సంగారెడ్డి
నమస్తే తెలంగాణ
మంగళవారం 25 మార్చి 2025
TUESDAY, MARCH 25, 2025

# కలెక్టరేట్ ప్రజావాణికి 69 అర్జీలు



సంగారెడ్డి కలెక్టరేట్ : అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ మాధురి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 24 : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి వారం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి 69 అర్జీలు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 25 అర్జీలు ఉండగా, మున్సిపల్‌కు సంబంధించి 10 అర్జీలు, మిగతా శాఖలకు సంబంధించి 34 అర్జీలు ఉన్నాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారులకు అందజేసి వాటిని సకాలంలో పరిష్కరించాలని కోరారు. ఆయా అర్జీలను స్వీకరించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ మాధురి వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పద్మజా రాణి, జెడ్పీ సీఈవో జానకిరెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### పాఠశాల అదనపు గదులను నిర్మించాలి

జిన్నారం, మార్చి 24 : జిన్నారం మండల కేంద్ర సమీపంలోని 1002 సర్వే నంబర్లో నూతనంగా నిర్మిస్తున్న అదనపు గదులను గ్రామంలోని పాత పాఠశాల స్థలంలో నిర్మించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతిని జిన్నారం గ్రామస్తులు కోరారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పాత పాఠశాల స్థలంలోని అదనపు గదులను నిర్మించాలని ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు. తద్వారా విద్యార్థులకు దూర భారం తగ్గుతుందని ఉన్నతాధికారులకు వివరించారు. గ్రామస్తులు ప్రవీణ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



ఖమ్మంపల్లిలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

మునిపల్లి, మార్చి 24 : అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో సోమవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ శివారులో శ్రీసాయి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మంపల్లి, బుధేరా, బేలూర్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చంటి క్రాంతికిరణ్ మాట్లాడుతూ.. ఆరుగ్యారెంటీలు, హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలన నచ్చక ఆ పార్టీ శ్రేణులు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్, శశికుమార్, భాస్కర్, ఆనంద్‌రావు, మౌలనా,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ



బొల్లారం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ పారితోష్ పంకజ్

జిన్నారం, మార్చి 24 : జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బొల్లారం పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ పారితోష్ పంకజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఎస్పీ పోలీసుల పనితీరును సీఐ రవీందర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌ల పై నిఘా పెట్టాలని సూచించారు. ఎస్సైలు దశరథ్, కృష్ణారెడ్డి ఉన్నారు.

**అమీన్‌పూర్‌లో..**

అమీన్‌పూర్ మార్చి 24 : ఎస్పీ పారితోష్ పంకజ్ అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను తిరిగి స్టేషన్ పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. ఈజీ మని అనేది సైబర్ నేరగాళ్ల పన్నాగమని గుర్తించాలని యువతకు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## సప్తాహాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



భజన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, మార్చి 24 : నారాయణఖేడ్ మండ లం చాప్టా(కె)లో నిర్వహించిన అఖండ హరినామ సప్తాహ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహారెడ్డి శ్రేయారెడ్డి, మాజీ సర్పంచ్ పార్శెట్టి సంగప్ప, నాయకులు అనంత్‌రెడ్డి, సిద్దన్న, పీరన్న, అనిల్ పాల్గొన్నారు.

## కల్యాణం.. కమనీయం



బ్రహ్మోత్సవాల్లో భద్రకాళీ సమేత వీరభద్రస్వామివార్లకు కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకస్వాములు

గుమ్మడిదల, మార్చి24 : మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయకమిటీ చైర్మన్ మద్దిప్రతాప్‌రెడి ఈవో శశిధర్‌గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సోమయ్య, ధర్మకర్తల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తహసీల్దార్ గంగాభవానీ, ఎంపీడీవో ఉమాదేవి, మాజీ చైర్మన్లు గటాటి భద్రప్ప, శ్రీనివాస్‌రెడ్డి, సురభీ నాగేందర్‌గౌడ్, సద్దివిజయ భాస్కర్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## విద్యపై గొల్లకురుమలు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



జాతరలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

రాయికోడ్,మార్చి24 :కురుమల కుల దైవం బీరప్పస్వామి,మల్లన్నస్వామిల ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని సింగితం గ్రామంలోని శ్రీబీరప్పస్వామి అలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ బీరప్పస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్లకురుమలు తమ పిల్లలకు విద్యపై శ్రద్ధ వహించి పెద్ద చదువులు చదివించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయికుమార్, శశికుమార్, రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాపు మల్‌శెట్టి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విఠల్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, మండల కురుమ సంఘం నాయకులు మల్లేశం, తుకారం కురుమ, నాగార్జున, పాండు, అడివయ్య, ప్రభాకర్, తుకారం, మాజీ సర్పంచ్ అంబన్న, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షుడు రాజు కురుమ, నాయకులు కిష్టయ్య, అంజయ్య, శ్రీనివాస్, అంజయ్య, బాబులు ఉన్నారు.

## బ్రాహ్మణ సంఘం సభ్యులకు సన్మానం



సన్మానం చేస్తున్న సంఘ జిల్లా సభ్యులు

అందోల్, మార్చి 24 :తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల సమైఖ్య ఆధ్వర్యంలో స్వర్ణగిరిలో జరిగిన నూతన కార్యవర్గ సభ్యులను జిల్లాకు చెందిన కార్యవర్గం సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజశేఖర్ కులకర్ణి, కార్యవర్గ సభ్యులు రవిశంకర్, శ్యామ్‌రావు, వాసుదేవరావు, శిరీష, అశోక్, వసంత్‌రావు, పాండురంగారావు, మారుతిరావు తదితరులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



దామర చెరువు సమీపంలో అక్రమ ప్రహరీ నిర్మాణం

జిన్నారం, మార్చి 24 : బొల్లారం మున్సిపల్ పరిధిలోని దామర చెరువు ఎఫ్టీఎల్ బఫర్ జోన్లలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. సర్వేనెంబర్ 44, 46లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమార్కులు యథేచ్ఛగా ప్ర హరీ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు తనిఖీ చేసి ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి



దాడి వివరాలను తెలుసు కుంటున్న రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి

పుల్కల్, మార్చి 24 : బీఆర్ఎస్ నాయకుడు పల్లె సంజీవయ్య, అతడి కుమారుడు క్రాంతిపై అమానుషంగా రౌడీ మూకలతో దాడి చేయించినందుకు మేడికొండ మురళీ కృష్ణపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి డిమాండ్ చేశారు. రెండు రోజుల కింద గొంగ్లూరులో పల్లె సంజీవయ్యపై దాడి జరిగిన విషయం తెలుసుకొని గ్రామంలో ఉన్న పల్లె సంజీవయ్యను సోమవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, వీర్‌శెట్టి, అశోక్, నగేశ్ గౌడ్, అర్షద్, బ్రహ్మానంద రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కోర్టు తాత్కాలిక భవనానికి మరమ్మతులు



మరమ్మతులు ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్

జిన్నారం, మార్చి 24 : జిన్నారం మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కామ్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు మరమ్మతుల నేపథ్యంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి సోమవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలానికి కోర్టును మంజూరు చేసిన హైకోర్టుకు, న్యాయవాది పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాశ్వత భవనం నిర్మించే వరకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఈ భవనం నుంచే కోర్టు కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిన్నారం సర్కిల్ పరిధిలోని 4 పోలీస్ స్టేషన్లు, మూడు మండలాలను కలుపుకొని జూనియర్ సివిల్ జడ్జి కామ్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మంజూరయ్యిందన్నారు. గతంలో కోర్టుకు వెళ్లాలంటే దాదాపు 50 కిలోమీటర్లు ప్రయాణించి వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులను మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ తో కలిసి స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, అడ్వకేట్లు శ్రీనివాస్ గౌడ్, ప్రకాశ్, శ్రీనివాస్, సత్యనారాయణ, బాలకిషన్, ఏజీపీ సుధాకర్, మధుశ్రీ, నాగరాజు, సాయి, స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, నరేశ్, నరేందర్ గౌడ్, కోటేష్ గౌడ్, భాస్కర్, రాజిరెడ్డి, వెంకటేశ్ గౌడ్, యాదగిరి, ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఎర్రరాయి ట్రాక్టర్ పట్టివేత

జహీరాబాద్, మార్చి 24 : ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఎర్రరాయి ట్రాక్టర్‌ను సోమవారం రాత్రి హద్నూర్ పోలీసులు పట్టుకున్నారు. న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ కథనం ప్రకారం.. స్థానిక మండలంలోని గణేశ్‌పూర్ గ్రామ శివారులోని ఎర్రరాయిని గనుల నుంచి ఎర్రరాయిని ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారు. కర్ణాటకకు తరలిస్తున్న ట్రాక్టర్‌ను మండలంలోని హుస్సేల్లి గ్రామ శివారులోని తెలంగాణ-కర్ణాటక సరిహద్దు సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. హద్నూర్ స్టేషన్‌కు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## డంపింగ్‌యార్డును రద్దు చేయాలి



హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

గుమ్మడిదల, మార్చి 24 : ప్యారానగర్ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులతో జీహెచ్‌ఎంసీ చేపట్టిన డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)ను రద్దు చేయాలని సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు లోని ధర్నా చౌక్ వద్ద సీపీఎం, జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాములు, జేఏసీ చైర్మన్ చిమ్ముల జైపాల్‌రెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, చిన్నపాపని కుమార్‌గౌడ్, సీపీఎం నాయకులు కే. రాజయ్య, నాగేశ్వర్, జయరాజ్‌తో పాటు జేఏసీ నాయకులు వంద మంది నల్లవల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు ధర్నా చేపట్టారు. ప్యారానగర్ డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)గండం నుంచి గట్టెక్కించు సీఎం రేవంతన్న.. అంటూ నల్లవల్లి గ్రామానికి చెందిన జింక ఇందిరా ధర్నా చౌక్ వద్ద ఆవేదనను తెలిపింది. అనంతరం సీపీఎం రాష్ట్ర అధ్యక్షుడు చుక్కరాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి, ప్యారానగర్ డంపింగ్‌యార్డును రద్దు చేయాలని 48 రోజులుగా రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలిసికట్టుగా డంపింగ్‌యార్డు అనుమతులు రద్దు అయ్యే వరకు పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. నల్లవల్లి, కొత్తపల్లి, గుమ్మడిదల గ్రామాలకు చెందిర రైతు జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి.


## స్వచ్ఛంద సేవలు అభినందనీయం



ట్యాంకును జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 24 : వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డి మున్సిపాలిటీకి అందజేసిన ఉచిత మంచినీటి ట్యాంకర్‌ను తన క్యాంప్ కార్యాలయం వద్ద కలెక్టర్ వల్లూరు క్రాంతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏటా ఎండాకాలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపాలిటీకి ట్యాంకర్ ద్వారా ప్రతిరోజు మంచినీటి సరఫరా చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. నిర్వాహకులు తోపాజీ అనంత కిషన్, మున్సిపల్ కమిషనర్ ఎస్‌సీవీకే చవాన్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



శిక్షించాలని డిమాండ్ చేస్తున్న న్యాయవాదులు

జహీరాబాద్, మార్చి 24 : న్యాయవాదులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపు మేరకు న్యాయవాదులపై దాడిలను ఖండిస్తూ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు విధులను బహిష్కరించారు. స్థానిక కోర్టు నుంచి ప్రధాన రోడ్డు మార్గం మీదుగా పట్టణ పోలీస్‌స్టేషన్ వరకు నిరసన ర్యాలీని నిర్వహించారు. న్యాయవాదిపై హత్యకు పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించాలని కోరుతూ జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాల్, న్యాయవాదులు పాండురంగారెడ్డి, అశోక్‌పాటిల్, శ్రీనివాస్‌రెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



## నిరసన

ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీస్ అండ్ కాలేజ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఏఐఎఫ్‌యూసీటీవో) ఆధ్వర్యంలో సోమవారం తారా ప్రభుత్వ కళాశాల ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. భోజన విరామ సమయంలో రెగ్యులర్, కాంట్రాక్ట్, అతిథి అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసనలో పాల్గొన్నారు. **-సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 24**

## మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించాలి



గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

జిన్నారం, మార్చి 24 : గడ్డపోతారం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్‌ను స్థానికులు విజ్ఞప్తి చేశారు. సోమవారం కమిషనర్ జైత్రం నాయక్‌ను మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నారాబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామస్తులు సమస్యలపై కమిషనర్‌తో చర్చించారు. మున్సిపాలిటీలోని నాలుగు గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయకుండా అలంకారప్రాయంగా మారాయని, పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్లు సక్రమంగా పనిచేయడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీ అనుమతులు లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవి కావడంతో గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తుతున్నాయని, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసి సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు విన్నవించారు. మున్సిపల్ అభివృద్ధిలో తమ సంపూర్ణ సహకారం అందిస్తామని కమిషనర్‌కు తెలిపారు. మాజీ వార్డు సభ్యులు మద్దూరి కార్తీక్, కరుణాకర్ గౌడ్, బాబు, అశోక్ పాల్గొన్నారు.

## ఈజీఎస్‌తో ఉపాధి కల్పన

జిన్నారం, మార్చి 24 : గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పారదర్శకంగా నిబంధనల ప్రకారం అమలు చేసేందుకే ఏటా సామాజిక తనిఖీ నిర్వహించి గ్రామసభల్లో సమీక్షిస్తున్నట్లు ఏపీవో రామ్మోహన్ అన్నారు. సోమవారం జిన్నారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పట్టణాలకు ఉపాధి కోసం వలసలను నివారించే వారు.. నివసిస్తున్న గ్రామాల్లోనే పేదలకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామ సభల తీర్మాణాలను మండల ప్రజా వేదికలో ఉన్నతాధికారుల సమక్షంలో వివరిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాణి క్యం, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

మునిపల్లి, మార్చి 24 : మండలంలోని తాటిపల్లిలో యూనిటైడ్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశిష్ట స్పందన లభించిందని యూనిటైడ్ కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం తెలిపారు. సోమవారం గ్రామంలో లయన్స్ క్లబ్ సాదురాం కంటి దవాఖాన సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజ లు అధిక సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన 25 మందికి కంటి అద్దాలను అందించినట్లు వెల్లడించారు.

## క్షయ వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత



క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న కార్యదర్శి అమూల్ గాంగ్లి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 24 : క్షయ వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ కార్యదర్శి అమూల్ గాంగ్లి పేర్కొన్నారు. సోమవారం తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్, జీవ శాస్త్ర విభాగాలు, మై భారత్ నెహ్రూ యువ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం, నెహ్రూ యువకేంద్ర అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ్యకుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ మిథున్ రాథోడ్, డాక్టర్ జోత్స్న, డాక్టర్ సుమతిదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సివిల్స్ పరీక్షలపై ప్రత్యేక అవగాహన**

సివిల్ సర్వీసెస్ పరీక్షలపై తారా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. 21 ఐఏఎస్ అకాడమీ బోధకుడు డాక్టర్ భవానీ శంకర్ విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే తీరును వివరించారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చేర్యాల్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

కంది, మార్చి 24 : కంది మండల పరిధిలోని చేర్యాల్‌లో సోమవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ. 45 లక్షలతో ఈ పనులు చేపడుతున్నారు. డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య, నాయకులు ఆంజనేయులు, రాంచందర్ నాయక్, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

### రుణ వసూళ్లకు వచ్చిన సిబ్బందిపై రైతుల ఆగ్రహం

చౌటకూర్, మార్చి 24 : మండలంలోని కొర్పోల్‌లో రుణ వసూళ్లకు వచ్చిన శివంపేట వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం (పీఏసీఎస్) సిబ్బందిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. రెండు లక్షలకు పైబడి ఉన్న రుణాలను చెల్లించాలంటూ సోమవారం సొసైటీ సిబ్బంది దామోదర్, సాయిలు గ్రామానికి వెళ్లారు. అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని, మాఫీ కానీ రైతులతో పాటు రూ. 2 లక్షలకు పైబడి బకాయిలు ఉన్న రైతులు కూడా బకాయిలు చెల్లించాలని సొసైటీ సిబ్బంది సూచించారు. దీంతో రైతులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామం నుంచి వెళ్లగొట్టారు. రుణమాఫీ చేశాకే అధికారులు గ్రామాల్లో అడుగుపెట్టాలని, లేని పక్షంలో అడ్డుకుంటామని రైతులు హెచ్చరించారు.

### పొలాల్లోకి మురుగు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలి



పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేస్తున్న దిడ్గి గ్రామ రైతులు

జహీరాబాద్, మార్చి 24 : పంటపొలాల్లోకి మురుగు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ మండలంలోని దిడ్గి గ్రామ రైతులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శిని కలిసి గ్రామ సమీపంలోని కోత్తూర్(బి) గ్రామం నుంచి ప్రవహిస్తున్న మురికి నీటిపై రైతులు ఫిర్యాదు చేశారు. కోత్తూర్(బి) గ్రామం నుంచి ప్రవహిస్తున్న మురుగు తమ పంటపొలాల్లోకి వెళ్లడం వల్ల పంటలు పాడైపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు వీర్‌శెట్టి, రాజేశ్వర్, చంద్రప్ప, బిచ్చన్న, ప్రసాద్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి

అందోల్, మార్చి 24 : జోగిపేట కోర్టు ఆవరణలో సోమవారం జడ్జి ధనలక్ష్మి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టుకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చాలనే లక్ష్యంతో చలివేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగమేశ్వర్, పీపీ స్వాతిగౌడ్, ఏజీపీ షంషీర్, తదితరులు పాల్గొన్నారు.

### 31లోగా ఎల్ఆర్ఎస్ చెల్లించాలి

హత్నూర, మార్చి 24 : మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని హత్నూర ఎంపీవో యూసుఫ్ తెలిపారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ చెల్లించుకునేలా వెసులబాటు కల్పించిందని, ప్రజల్లోకి తీసుకెళ్లి సకాలంలో ఎల్ఆర్ఎస్ ఫీజు లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### పట్టపగలు వెలుగుతున్న వీధిదీపాలు



కొడిప్యాకలో వెలుగుతున్న వీధిదీపాలు

హత్నూర, మార్చి 24 : హత్నూర మండలం కొడిప్యాకలో వీధిదీపాలు పట్టపగలు వెలుగుతున్నాయి. గ్రామంలో రాత్రి సమయంలో వెలుతురు కోసం విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన వీధిదీపాలు అధికారుల నిర్లక్ష్యంతో రాత్రి పగలు తేడాలేకుండా వెలుగుతూనే ఉన్నాయి. అధికారులు స్పందించి కేవలం రాత్రి సమయంలో మాత్రమే వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకొని విద్యుత్ ఆదా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**డాక్యుమెంట్ పోయినది**

నజీమా బేగం, భర్త: S.K. Md. నసురుల్లా, నివాసం: ఇం.నెం. 8-3-225/A/123, యాదగిరి నగర్, యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్, హైదరాబాద్ అను నేను, 28-02-2025న యాదగిరి నగర్, హైదరాబాద్ నుండి RTC బస్‌లో బుధేరాకు ప్రయాణిస్తూ బుదేరాకు చేరుకున్నాక SRO సదాశివపేట వద్ద రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ నెం. 4783/2017 ద్వారా ఒరిజినల్ రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ కలిగిన కవర్ పోయినది. ఎవరికైనా దొరికినచో సంప్రదించండి:

Cell: 9849509694